# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 28 | ఫిబ్రవరి | 2025 | పేజీలు: 6


సజావుగా ఎం.ఎల్.సి.

## ఎన్నికల పోలింగ్

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



4

చిన్న పరిశ్రమలు బతకాలంటే

## సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

సింగరేణి ధర అందుబాటులో లేనందునే

వేరే చోట కొనుగోలు చేస్తున్నాం

వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా మాకు ముఖ్యమే

సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం కోల్పోవాలని కూడా లేదు

సింగరేణి భవన్ లో సీఎండీ ఎన్.బలరామ్



2

# మెప్మాలో... మెక్కుడేనా?

అస్మదీయులకు ఆపన్నహస్తం

అసలు లబ్ధి దారులకు భస్మా సుర హస్తం ..?

ఆదిలాబాద్ మెప్మా లో ఏకచ క్రాధిపత్యం ..!

సంఘాలకు కనీస సమాచారం కూడా ఇవ్వని వైనం ...




ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 27, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ మెప్మా లో తవ్విన కొద్ది అక్రమాలు బయట కొస్తు న్నాయి. కార్యాలయ వ్యవహా రాలు, సిబ్బంది తో దురుసు త నం, నిధుల దుర్వినియోగం, అడ్డగోలు బిల్లులు ఇలాంటి వారిపై "ప్రజా జ్యోతి " క్రమం తప్పకుండా కథనాలు ప్రచురి స్తూనే ఉంది. ఇక తవ్విన కొద్ది అక్రమాలు అన్న చందంగా ప్ర స్తుతం మరో కోణం వెలుగు లో కి వచ్చింది. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను వారి ప్రయో జనం కోసం ముందుకు తీసుకొ చ్చాయి. ఇందులో ఎక్కువ మందికి లబ్ధి చేకూరాలని ఎ న్నో ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో బ్యాంకు లింకేజి ఇలాంటివి సర్వ

..మిగతా 2లో

# జిల్లాలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

చెదురు ముదురు సంఘటనలు మినహా

జిల్లా వ్యాప్తంగా ప్ర శాంతం

పలుచోట్ల పోలీసుల అత్యు త్సాహం

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి న జిల్లా కలెక్టర్, ఎస్పీ

అదిలాబాద్ జిల్లాలో పట్టబద్రు ల స్థానానికి 69.47 శాతం

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానా నికి 92.78 శాతం పోలింగ్

పోలింగ్ సరళిని పరిశీలించిన నాయకులు, ఎమ్మెల్యేలు

బజార్ హత్నూర్ లో ఓటు హ క్కు వినియోగించుకున్న ఎంపి



3



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

**70 శాతం ఓట్లు నరేందర్‌రెడ్డికే**

**కష్టపడి పనిచేసిన పార్టీ శ్రేణు లకు ధన్యవాదాలు**

**కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అ సెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివా సరెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 27, (ప్రజా జ్యోతి)** ఓటింగ్ సరళిని చూస్తే తప్ప కుండా తమ కాంగ్రెస్ పార్టీ అ భ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి వి జయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భారీ మెజార్టీతో గెలువబోతున్నారని ఆశాభా వం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టణం లోని పోలింగ్ కేంద్రాలను ఆ యన సందర్శించి పోలింగ్ సర ళిని పరిశీలించారు. పోలింగ్ జరుగుతున్న తీరును కాంగ్రెస్ శ్రేణులను అడిగితెలుసుకు న్నారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. పట్ట భద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకునేలా చూశా రని అన్నారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాసరెడ్డి మాట్లాడు తూ కాంగ్రెస్ శ్రేణులు గత నెల రోజుల నుంచి చాలా కష్టపడి పనిచేశారని, నరేందర్‌రెడ్డి గెలు పే లక్ష్యంగా విశేషంగా కృషి చే శారని, వారందరికీ ప్రత్యేక ధ న్యవాదాలు తెలియజేస్తున్నా మని అన్నారు. కొన్నిచోట్ల ఓటర్లకు అవసరమైన వసతు లు కల్పించారని అన్నారు. ఎ న్నికల్లో నరేందర్‌రెడ్డి ముందువ రుసలో దూసుకెళ్లారన్నారు. అంతే ఉత్సాహంతో పట్టభద్రు లు సైతం కదిలిచ్చి తమ ఓటు హక్కును వినియోగించు కోవ డం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో మ రిన్ని విజయాలు సాధించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు కిందిస్థాయి నుంచి పా ర్టీ నిర్మాణం కోసం ప్రయత్నిస్తు న్నారని అన్నారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించి గౌరవిస్తుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆ యన వెంట పట్టణ గ్రామీణ మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నా రు.

# జన్నారం మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు!



**జన్నారం ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27 :** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని స్థానిక తహసిల్దార్ %జ%.రాజ మనోహర్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ జన్నారం మండలం పొనకల్ పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, మొత్తం 101 మంది ఉపాధ్యాయులకు గాను 95 మంది ఓటు హక్కును వినియోగించుకోగా, 94.6 శాతం పోలింగ్ జరిగిందన్నారు. అలాగే 46, 47 పోలింగ్ కేంద్రాలలో 1523 పట్టభద్రులకు గాను దాదాపు1,050 మంది ఓటు హక్కును వినియోగించుకోగా పోలింగ్ కేంద్రం 46లో 70.35, 47 లో 76.5% పోలింగ్ జరిగిందని ఆయన వివరించారు.

# మెప్మాలో... మెక్కుడేనా?

**మొదటి పేజీ తరువాయి...**

సాధారనంగా జరిగేవి. ఇక లేటెస్ట్ గా అంటే కేంద్ర ప్ర భుత్వ సంస్థ అయిన రైల్వే శా ఖ వారు మహిళా సంఘాల ఉత్పత్తులను ప్రోత్స హించా లని ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ లో ఓ గతి కేటాయించినట్టు తెలిసింది. ఇట్టి సదుపాయాన్ని పట్టణం లోని స్వయం సహా యక సంఘాలకు అందజేయా లని అన్న ని బందన ఉన్న ప్ప టికీ అట్టి స్థలాన్ని డి.ఎం.సి. తనకి తెలిసిన ఓ వ్యక్తి కి అప్ప గించారని సమాచారం. ఇట్టి వి షయం పై సంబందిత సిబ్బంది ని విచారించగా తమకేమి తెలి యదు అన్న సమాధానమే వ స్తుంది. పట్టణ స్థాయిలో పట్ట ణ సమాఖ్య సమావేశాలలో చర్చించి అందుకు ఎవరైనా ముందుకు వచ్చేలా సంఘాల వాళ్ళను సిబ్బంది ప్రోత్సహిం చాలి. కాని ఆదిలాబాద్ పట్ట ణంలో సిబ్బంది కి ఎలాంటి స మాచారం లేదు. అటు సమా ఖ్యలకు కుడా ఎలాంటి సమా చారం లేకుండా డి.ఎం.సి. తన ఇష్టానుసారం అప్పగించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్య వహారం గత రెండు సంవత్సరా ల నుండి నడుస్తున్న అటు అ ధికారులకి గాని ఇటు సంబంది త సిబ్బందికి గాని సమాచారం లేకుండా ఏక పక్ష నిర్ణయాలు తీసుకున్నారన్న అపవాదు మూటగట్టుకున్నారు. స్థానిక డి.ఎం.సి. ఎందుకిలా చేయా ల్సి వచ్చింది ..? ఆదిలాబాద్ లో అసలు సంఘాలే లేవా ..? లేదంటే ఆ వ్యాపారం ఎవరికీ తెలియనిదా అంటే అది కాదు. రైల్వే స్టేషన్ లో సమోసాలు, టీ , వాటర్ బాటిళ్ళు అమ్ముకో వడం తద్వారా వచ్చిన ఆదా యంతో కుటుంబ పరిస్థితులు చక్కదిద్దుకోవడం, ఇందులో అంత పెద్ద సాంకేతికత ఏమి లేదు. ఎవరైనా ఈ వ్యాపారం చేసుకోవచ్చు. కాని డి.ఎం.సి. మాత్రం అసలు లబ్దిదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుం డా తనకి తెలిసిన సన్నిహితు డికి అప్పజేప్పారని అందరు గుసగుసలాడుకుంటున్నారు.

**అసలు ఎవరికీ చెప్పక పోవ డానికి గల కారణాలేంటి ...?**

రైల్వే స్టేషన్ లో షాప్ వ్యవహా రం ఎవరికీ చెప్పకపోవదానికి అసలు కారణాలు ఏమిటని శో ధిస్తే బయట వ్యక్తులకి అప్ప జెపితే తనకొచ్చే కమీషన్ పో తుందనే కక్కుర్తి తోనే ఇలా వ్య వహరించారని పలువురి ఆరో పిస్తున్నారు. మరి సంస్థ కోసం పని చేయాల్సిన ఉద్యోగి ఇలా తన సన్నిహితులకి ఇచ్చుకోవ డం ఎంత వరకు సమంజసమ ని తెలిసిన స్వయం సహాయక సంఘాల సభ్యులు వాపోతు న్నారు. అలాంటి అవకాశం ని రుపేదలకి అప్పగిస్తే వారి జీవ న ప్రమాణాలు మెరుగు పడే అవకాశం లేకపోలేదు. కాని అ సలు పేదల కోసం పని చేయా లనే తపన లేని ఇలాంటి సి బ్బంది వలన సంస్థ లక్ష్యం నీ రుగారి పోతుందని కొందరు వా దిస్తున్నారు. ఇలాంటి తప్పుడు పనిచేసే సిబ్బంది పై సంబంది త అధికారులు ఎందుకు చ ర్యలు తీసుకోవడం లేదనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇకనై నా మునిసిపల్ కమీషనర్ క ల్పించికొని సంబదిత విషయం లో విచారణ జరిపి అసలు ల బ్దిదారులకు న్యాయం చేయా లని కోరుతున్నారు.



# పోచమ్మ ఆలయాభివృద్ధికి కృషి చేస్తా





**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 27, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని లక్కరాం గ్రామ సమీపంలోని పోచమ్మ ఆల యాభివృద్ధికి కృషి చేస్తానని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండలంలోని లక్క రాం గ్రామసమీపంలోని పోచ మ్మ ఆలయాన్ని సందర్శించి, గ్రామస్తులతో కలసి ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆ లయంలో నెలకొన్న సమస్యల ను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లా రు. ఆలయంలో త్రాగు నీటి కోసం బోర్ బావి వేస్తామని, రే కుల షెడ్డు ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రా మస్తులు తదితరులు పాల్గొ న్నారు.

# ఘనంగా ముగిసిన శివరాత్రి మహోత్సవాలు






**జైనూర్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామంలో మహాశివరాత్రి మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ ముందుగా శ్రీ పూలజీ బాబా సమాధి దర్శనం గ్రంథ పూజ చేశారు అనంతరం ఎమ్మెల్యే కోవ లక్ష్మీ మాట్లాడుతూ రెండు రోజులుగా ఎంతో శాంతి యుత వాతావరణంలో భజన కిర్తనాలతో ఎంతో ఘనంగా నిర్వహించారు పట్నాపూర్ ఆధ్యాత్మిక ధ్యాన కేంద్రం అభిరుద్ధి కొరకు నిధులు మంజూరు చేస్తాం శ్రీ పూలజీ బాబా తపస్సు చేసిన దామాజి పుణ్యక్షేత్రం తపోభూమి మల్లంగి యందు భక్తులకు సౌకర్యాలు నిమిత్తం అటవీ శాఖ అనుమతి తీస్కొని అభిరుద్ది చేస్తాం ఇప్పటికే పలు నిధులతో అభిరుద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని తెల్పారు వారితో పాటు సిద్దేశ్వర్ సంస్థాన్ అద్యుక్షుడు కేశవ్ రావు ఇంగిలే గౌరవ అద్యుక్షుడు వమాన్ రావు ఇంగిలే ఆంధ్ సంఘం జిల్లా అద్యుక్షుడు విష్ణు ముఖడే నాయరాయన్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు





**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 27, (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్సీ ఎన్నికలు ఉమ్మడి ఆదిలాబా ద్ జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. చెదురు ము దురు సంఘటన లు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎ లాంటి అనుభవం లేని పోలీ సులకు విధులు అప్పగించడం వల్ల వారు అత్యుత్సాహం ప్రదర్శిం చారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలో ని తీగల పాహడ్ పోలింగ్ కేంద్రం వద్ద పోలీసుల కొందరు అత్యుత్సా హం ప్రదర్శించి స్థానిక బిజెపి నాయకుల పై దురుసుగా ప్రవ ర్తించడం వల్ల కాంగ్రెస్, బిజెపి నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకోని ఘర్షణ కు దా రి తీసింది. ఒకరి పై ఒకరు రా ళ్లు రువ్వుకున్నారు. దీంతో బి జెపి నాయకులు ఆందోళన కు పూనుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రం లో ని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద కూడా కొం దరు అత్యుత్సాహం ప్రదర్శిం చారు. అనేక మందివిలేకరులు పోలింగ్ కేంద్రాల వద్ద బయట పోలింగ్ లో పాల్గొన్న ఓటర్ల పో టోలు తీసుకోడానికి వెంట సెల్ ఫోన్ లు తీసుకెళ్ళి పోటోలు తీసుకుని వెళ్లి పోయారు. ప్రజా జ్యోతి విలేకరి పోటోలు తీసు కో డానికి సెల్ ఫోన్ తీసుకుని వెల్తుండగా అడ్డుకున్నారు. కనీ సం పోలింగ్ సరళిని పరిశీలించడానికి కూడా వెల్లకుండా అ డ్డు కున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన అనుమతి పా సు చూపించి నప్పటికి అను మతించలేదు. ఈ విషయం స్థానిక ఎస్ ఐ తిరుపతి దృష్టికి తీసుకు పోగా మీరు విలేకరి అ ని తెలియక పోలీసులు అలా ప్రవర్తించారని సమర్ధించుకోవడం గమనార్హం. మరో రెండు మూడు చెదురు ముదురు సం ఘటనలు మినహా పోలింగ్ ప్ర శాంతంగానే జరిగింది. పోలిం గ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్, జి ల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని ఏ ర్పాట్లను ఎప్పటికప్పుడు పరి శీలించారు. పోలింగ్ కేంద్రాల ను తనిఖీ చేసి వసతులను ఆ రాతీశారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సైతం పలు పోలింగ్ కేం ద్రాలను సందర్శించి పోలీస్ బందోబస్తును పర్యవేక్షించా రు. వివిధ పార్టీల నాయకులు ఎంపీ ఎమ్మెల్యేలు ఎప్పటి క ప్పుడు పోలింగ్ సరళిని పరి శీలించారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ తన సొంత మండ లం అయినా బజార్ హత్నూర్ లో పట్టబద్రుల ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో పట్టభద్రుల స్థానానికి 69.47% పోలింగ్ న మోదు కాగా ఉపాధ్యాయల స్థానానికి 92.78 శాతం పోలిం గ్ నమోదయింది.

### జన్నారంలో పోలింగ్ సరళిని పరిశీలించిన పట్టభద్రుల అభ్య ర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి

ప్రజాస్వామ్య బద్దంగా పట్టభ ద్రులు, ఉపాధ్యాయులు రా జ్యాంగం ద్వారా కల్పించిన ఓటనే ఆయుధాన్ని వినియో గించుకోవడానికి నూతన ఉ త్సాహంతో, ముందుకు వచ్చి ప్రజాస్వామ్యంను కాపాడటం లో భాగస్వాములు అవుతు న్నారని పట్టభద్రుల అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి అ న్నారు. గురువారం జన్నారం మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో కొన సాగుతున్న పట్టభద్రుల ఎమ్మె ల్సీ ఎన్నికల విధానంను పరిశీ లించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి ఎ మ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల అభ్య ర్థి నరేందర్ రెడ్డి భారత రా జ్యాంగ నిర్మాత డా. బాబాసా హెబ్ అంబేద్కర్ ఎంతో శ్రమిం చి రాజ్యాంగాన్ని రూపొందించి, ప్రజలందరికి నిజమైన ప్రజా ప్ర తినిధిని ఎన్నుకోవడానికి ఓటు అనే ఆయుధాన్ని అందించార ని, ప్రతి ఒక్క పట్ట భద్రుడు, ఉ పాధ్యాయుడు తమ అమూల్యమైన ఓటు హక్కును విని యోగించుకోని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపు నిచ్చా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆదిలాబాద్ లో ఎమ్మెల్యే పాయల శంకర్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్సాహం గా పట్టభద్రులు, ఉపాధ్యాయు లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ముందు కు వచ్చారని ఆదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొ న్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పో లింగ్ ప్రక్రియను జిల్లా కేంద్రంలో పరిశీలించి కొనసాగుతున్న ఎ న్నికల పోలింగ్ సరళిని పార్టీ నాయకులను అడిగి తెలుసు కున్నారు. ఎమ్మెల్సీ స్థానాలలో బిజెపి అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీ లించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఉమ్మడి ఆదిలాబాద్ - కరీంన గర్-నిజామాబాదు, మెదక్ ప ట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పా ర్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలు పు కొరకై కార్యకర్తలకు ఉత్తేజ పరుస్తూ అదిలాబాద్ టౌన్ లో గల సరస్వతీ నగర్ పోలింగ్ బూత్, భుక్తాపూర్,తిరుపల్లి , డైట్ గ్రౌండ్ , హ్యాండ్ క్యాప్ కా లనీల్లో ఉన్న పోలింగ్ బూత్ ల ను పర్యవేక్షించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి సందర్శించి పోలింగ్ సర ళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, పోలింగ్ ఏజెంట్లు ఎన్నికలు పూర్తి అ య్యేవరకు కేంద్రం వద్దనే ఉం డాలని ఓటు వేయడానికి వచ్చే ఓట్లరకు ఓటింగు విధానం పైన అవగాహన కల్పించాలని కో రారు. శ్రీకాంత్ రెడ్డి వెంట మా వల మండల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, కుదురుపాక సురేష్, వెంకటేష్, రేండ్ల రాజన్న, గౌతమ్, అడేల్లు తదితరులు పాల్గొన్నారు.

### ఉట్నూర్ లో పట్టభద్రుల పో లింగ్ సరళిని పరిశీలించిన ఖా నాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్

ప్రజాస్వామ్య బద్దంగా పట్టభ ద్రులు,ఉపాధ్యాయులు రా జ్యాంగం ద్వారా కల్పించిన ఓ టనే ఆయుధాన్ని వినియోగిం చుకోవడానికి నూతన ఉత్సా హంతో, ముందుకు వచ్చి ప్రజా స్వామ్యంను కాపాడటం లో భాగస్వాములు అవుతున్నార ని ఖానాపూర్ నియోజ కవర్గ శాసనసభ్యులు వెడ్మబొజ్జు ప టేల్ అన్నారు. గురువారం ఉ ట్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎ న్నికల విధానంను పరిశీలిం చారు.కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని అడిగి తెలు సుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఎంతో శ్ర మించి రాజ్యాంగాన్ని రూపొం దించి,ప్రజలందరికి నిజమైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకోవడా నికి ఓటనే ఆయుధాన్ని అం దించారని, ప్రతి ఒక్క పట్టభద్రు డు ,ఉపాధ్యాయుడు తమ అ మూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోని, ప్రజాస్వా మ్యాన్ని కాపాడాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

### ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

ముధోల్ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళి తీరును స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ పరిశీలించారు. కార్యక ర్తలు, నాయకుల ను పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నా రు. ఎమ్మెల్యే వెంట పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.







# చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

సింగరేణి ధర అందుబాటులో

లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నాం

వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా మాకు ముఖ్యమే

సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం

కోల్పోవాలని కూడా లేదు

సింగరేణి భవన్ లో సీఎండీ ఎన్.బలరామ్




రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి): బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు.తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జిలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు. దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు సురేందర్ రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

## సామూహిక వివాహాలు పేదలకు వరం: ఆత్రం సుగుణక్క





జైనూర్ సిర్పూర్ (యు) ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) సామూహిక వివాహాలు పేదలకు వరం లాంటివని,అవి పేదలకు ఎంతో అవసరమని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క తెలిపారు.సిర్పూర్-యు మండలంలోని మహాగాం గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సూరోజీ బాబా పుణ్యథితిని పురస్కరించుకొని గురువారం సామూహిక వివాహాలు ఘనంగా జరిగాయి.కుటుంబ సభ్యులతో కలిసి హాజరైన సుగుణక్క నూతన వధూవరులను ఆశీర్వదించి కానుకలు అందించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ సూరోజీ బాబా పుణ్యథితిని పురస్కరించుకుని ప్రతి ఏడాది సామూహిక వివాహాలు జరుపటం, ఈ ఏడాది కూడా 15 జంటలకు వివాహాలు జరిపించటం అభినందనీయమని అన్నారు.ఆదివాసీలు ఇలాంటి సాంప్రదాయం పాటించడం మంచి పరిణామమని, ఇలాంటి వివాహాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.కట్న కానుకల సాంప్రదాయాన్ని వీడి సమసమాజ నిర్మాణానికి ఇలాంటి వివాహాలు పెరగాలన్నారు.నేడు పేదలు తమ పిల్లలకు పెళ్లిళ్లు చేయాలంటే అప్పులు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. పెళ్లిళ్లు చేయాలంటే వారికి ఎంతో కష్టం అని, ఇలాంటి సమయంలో పేదలకు ఉచిత వివాహాలు ఏర్పాటు ఎంతో అవసరమన్నారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఆడపిల్లల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు కష్టం కాకుండా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఠాధిపతి కైలాస్,కమిటీ సభ్యులు గేడం జగ్జీవన్,మెస్రం లక్ష్మణ్,ఆత్రం ఆనంద్ రావ్,ఊర్వత మోహన్,ఆత్రం తుకారాం,ఆత్రం దత్తు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కనక ప్రతిభ,పెందోర్ ప్రకాష్,ఉయిక చందన్ షా,తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థిని!



జన్నారం ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27 జన్నారం మండలంలోని బాదంపల్లి జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థిని అవంతిక హైదరాబాదులోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహించిన సైన్స్ ఫేర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మధ్యాహ్నం హైదరాబాదులోని రాష్ట్రపతి నిలయంలో విద్యార్థిని అవంతిక, ఆమె గైడ్ టీచర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవంతిక తన ప్రయోగాన్ని ప్రదర్శించారు. వారిని రాష్ట్రపతి నిలయం అధికారులు, పాఠశాల హెచ్ఎం జాడీ ప్రభాకర్, తదితరులు అభినందించారు



## మందమర్రి యువతికి గవర్నర్ చేతుల మీదుగా అవార్డు

మందమర్రి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి): మందమర్రి పట్టణంలోని సినిమాహల్ ప్రాంతానికి చెందిన సానికినేని అపూర్వ గురువారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా హైదరాబాద్ లో అవార్డు అందుకుంది. సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్ పల్లిలోని కస్తూర్బా గాంధీ డిగ్రీ, పీజీ మహిళ కళాశాలలో డిగ్రీ మూడోవ సంవత్సరం చదువుతున్న అపూర్వ వివిధ రాష్ట్రాలలో జరిగిన కబడ్డీ పోటీలలో పాల్గొని తన సత్తా చాటి గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంది. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన అపూర్వను, అలాగే కబడ్డీ కొచ్ దేవపూజాని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అభినందించి శాల్వతో ఘనంగా సన్మానించారు. పట్టణంలో సినిమా హల్ వద్ద నివాసం ఉంటున్న అపూర్వ తల్లితండ్రులు సాయి కుమార్ అరుణ దంపతులను బస్తీ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు అభినందించారు..

## మానవత్వం చాటుకున్న టూ టౌన్ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది



బెల్లంపల్లి, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి) ఓ అనాథ శవానికి అంత్యక్రియలు జరిపి బెల్లంపల్లి టూ టౌన్ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే బెల్లంపల్లి పట్టణం కాల్ టాక్స్ ఏరియాలో గత కొన్నేళ్లుగా ప్లాస్టిక్ కవర్లు ఏరుకుంటూ రోడ్లపై నిద్రిస్తూ పల్లపు రాజు అనే వ్యక్తి జీవనం కొనసాగిస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం రామకృష్ణ థియేటర్ ఎదురుగా రోడ్డుపై రాజు పడిపోయి ఉండడంతో అక్కడే ఉంటున్న ఒక మహిళ గమనించి 100కు డయల్ చేశారు. స్పందించిన బెల్లంపల్లి టూ టౌన్ కానిస్టేబుల్ సిహెచ్ రాజీవ్ రతన్, హెూంగార్డ్ సంపత్ ఘటన స్థలానికి చేరుకొని రాజు మృతి చెందినట్లుగా నిర్ధారించారు. రాజుకు సంబంధిత వ్యక్తులు ఎవరు లేకపోవడంతో మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించారు. రాజు మృతదేహానికి పోలీసులు, మున్సిపల్ సిబ్బంది సంప్రదాయబద్ధంగా అంతక్రియలు జరిపి మానవత్వం చాటుకున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల ఆకస్మిక దాడి




రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి): రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై రామకృష్ణాపూర్ పోలీసులు ఆకస్మిక దాడి చేసి 11 మందిని అరెస్టు చేసినట్లు పట్టణ ఎస్సై జి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.వారి వద్ద నుండి 38, 290 నగదు, నాలుగు మోటరు సైకిల్లు, ఒక కారు, 11 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# సజావుగా ఎం.ఎల్.సి. ఎన్నికల పోలింగ్

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**జైనుర్ ఫిబ్రవరి 27, (ప్రజా జ్యోతి)** మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. గురువారం జిల్లాలోని జైనూర్, కెరమెరి మండలాలలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి సభ్యుల ఎన్నిక పోలింగ్ ప్రక్రియ జిల్లాలో సజావుగా కొనసాగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, విద్యుత్, వెలుతురు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి వరసలో నిలబడి ఉన్న వారికి చిట్టీలు అందించి వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ తన గ్రాడ్యుయేట్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జన్నారంలో పోలింగ్ సరళిని పరిశీలించిన

# పట్టభద్రుల అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి!

**జన్నారం ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27** జన్నారం ప్రజాస్వామ్య బదంగా పట్టభద్రులు, ఉపాధ్యాయులు రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటనే ఆయుధాన్ని వినియోగించుకోవడానికి నూతన ఉత్సాహంతో, ముందుకు వచ్చి ప్రజాస్వామ్యంను కాపాడటంలో భాగస్వాములు అవుతున్నారని పట్టభద్రుల అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం జన్నారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధానంను పరిశీలించారు. కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డి .భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని రూపొందించి, ప్రజలందరికి నిజమైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకోవడానికి ఓటనే ఆయుధాన్ని అందించారని, ప్రతి ఒక్క పట్టభద్రుడు ఉపాధ్యాయుడు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని



పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించిన ఏమాజి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి)** ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పీటిసి ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొయ్యల ఏమాజి పరిశీలించారు. సిర్పూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల్లోని బెల్లంపల్లి, తాండూరు, కన్నేపల్లి, కాగజ్ నగర్, సిర్పూర్ తదితర మండలాల్లో ఓటింగ్ సరళిని పరిశీలించారు. మెజారిటీ ఓటర్లు బిజెపి వైపు మొగ్గు చూపారు అని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలో స్థానిక ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కేశవ్ రెడ్డి, పులగం తిరుపతి, గోవర్ధన్, శేషగిరి, చిరంజీవి, మహీధర గౌడ్, కమల, శీతల్, వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు

## క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ ఐపీఎస్ శ్రీనివాస్






**బెల్లంపల్లి, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి)** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా పట్టభద్రుల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 108 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. . ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది మొత్తం 560 మందితొ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఇలాంటి అవాంఛనియా లేకుండా ముందస్తు జాగ్రత్తలు మరియు భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయి రిసెప్షన్ సెంటర్ చేరేవరకు పటిష్టా భద్రత రోడ్డు బందోబస్తు వేయడం జరిగిందని తెలిపారు. సీపీ వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గొడవరిఖని ఏసీపీ రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఆర్ఐ సంపత్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, లక్షెట్టి పేట్ ఎస్ఐ లు ఉన్నారు.

# వైభవంగా సామూహిక వివాహాల మహోత్సవం

## ఏకమైన 15 జంటలు.. నూతన జంటలకు ఎమ్మెల్యే కోవలక్ష్మి సహాయం




**సిర్పూర్ (యు) ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** శివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని సిర్పూర్ (యు) మండలంలోని మహాగాం గ్రామంలో సురోజీ మహారాజ్ ఆలయ ప్రాంగణంలో గురువారం మధ్యాహ్నం నిర్వహించిన సామూహిక వివాహాలు వైభవంగా జరిగాయి. ఈ సామూహిక వివాహ వేడుకల్లో 15 జంటలు ఏకమయ్యాయి. 15 జంటల ఆడపడుచులకు మట్టెలు తాళిబొట్లు భోజన వసతి నీ ఆశీర్వాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి సొంత డబ్బులతో ఖర్చు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ వేడుకల్లో ఆమె పాల్గొని వధూవరులకు ఆశీర్వదించి కట్నా కానుకలు ఇచ్చారు. హెూమంలో వధూవరులతో కలిసి హెూమ పూజలు చేశారు.

### సామూహిక వివాహాలు పేదలకు వరం:- ఎమ్మెల్యే కోవ లక్ష్మి

సామూహిక వివాహాలు నిర్వహించడం పేదలకు వరం లాంటిదని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. మహాగాం సురోజీ మహారాజ్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 15 జంటలకు సామూహిక వివాహాలు జరిపించగా నూత నూతన వధూవరులకు కట్న కానుకలు అందించారు. ఆశీర్వదించారు. 15 మంది వధువులకు తాళిబొట్లు మట్టెలు బట్టలు, స్వయంగా ఎమ్మెల్యే నిధులతో ఇచ్చి సహాయం చేశారు. ప్రతి ఏడాది జరిగే సామూహిక వివాలకు ఎమ్మెల్యే సొంత డబ్బులతో కఠిన కానుకలు మట్టెలు పుస్తెలు భోజన వసతికి ఇవ్వడం పట్ల నాయకులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ...సద్గురు శ్రీ సరోజి మహారాజ్ అడుగుజాడల్లో నడుస్తూ, ఆధ్యాత్మిక మార్గంలో ఉండాలని.శ్రీ సురోజీ మహారాజ్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు జరగడం పేదలకు వరంలాంటివని, అవి పేదలకు ఎంతో అవసరమని,అదే విధంగా ఇప్పుడు మనమందరం అలాంటి వివాహాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.నేడు పేదలు తమ పిల్లలకు పెళ్లిళ్లు చేయాలంటే అప్పులు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. పెళ్లిళ్లు చేయాలంటే వారికి ఎంతో కష్టం అని, ఇలాంటి సమయంలో పేదలకు ఉచిత వివాహాలు ఏర్పాటు ఎంతో అవసరమన్నారు. పేదలు పేదలుగా ఉండకూడదని, వారు కూడా శ్రీమంతులుగా ఎదగాలన్నదే సురోజీ మహారాజ్ ఆశయం అని అన్నారు.అనంతరం మహాగాం ప్రజలు, నూతన వధూవరులు, మహారాజ్ తదితరులు సామూహిక వివాహాలను తన సొంత నిధులతో జరిపించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే గ శాలువాతో సత్కరించి, ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మార్సుకోలా సరస్వతి ,సురోజీ బాబా పితాదిపతి కైలాష్ మహారాజ్, జైనూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్ రావు,జైనూర్ సహకార చైర్మన్ హన్ను పటేల్, సిర్పూర్ ,(యు) మాజీ ఎంపీపీ తొడసం భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాష్,సిర్పూర్ (యు ) బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధర్మరావు,మాజీ సర్పంచ్ పద్మ రాజేశ్వర్,భూపతి,జైనూర్ ఉప అధ్యక్షులు ఆత్రం కోలాం శంకర్, లింగాపూర్ జడ్పీటీసీ ఆడే లక్య నాయక్,భీంరావు స్వామి,సార్మేడి ఆనందరావు, మహాగాం గ్రామ పటేల్, దేవస్థాన కమిటీ సభ్యులు ఆత్రం విశంబర్ రావు, షెడ్మకి సీతారాం,మాడవి భీం రావు, కుంరం భగవంత్ రావు, గేడం లక్ష్మణ్,లింగాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ జాటోత్ రాహుల్ మరియు మహారాజ్, మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

